


3

## ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చట్ట వ్యతిరేకం

■ ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ■ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 29 ఏప్రిల్ 2025 | ■ 12 పేజీలు





# సర్టిఫి'కేటు'గాళ్లు



A-SECTION,O/O DCO

Through Registered Post/E-mail

Office of the Commandant, 17th Bn,
I.T.B. Police Force
Ministry of Home Affairs/Govt. of India
P.O. Reckong peo, Distt. Kinnaur(H.P) -172107
Email id:- itcell17thbn@itbp.gov.in

No./ITBP/17bn/Estt-3/C&A Verification Corres./2025- 1833 Date-29-03-25

To
The District Magistrate,,
Distt- Adilabad,
State- Telangana, Pin Code-504001
E-Mail Id-collector_adbd-ts@nic.in

Subject:- Domicile verification for the recruitment of Constable (General Duty) in ITBP Force – regarding.

Sir,

It is brought to your kind notice that DEEPAK KUMAR PATEL S/O SH. SUBHASH PATEL resident of VILLAGE- ISLAM NAGAR, PO- ICHHODA, PS-ICHHODA TALUKA BOATH, DIST-ADILABAD (TELANGANA) PIN CODE-504307 has been enrolled in in the Indo-Tibetan Border Police Force for the post of Constable (General Duty) and presently undergoing Basic Training.

2. With reference to Recruit Training Centre, Kimin letter No. 103-104 dated 19-03-2025, it has been informed that the above newly enrolled Constable has acquired certificate of character and residence certificate issued by the authorities of District – Adilabad (Telangana).

3. As such, identity of the above newly enrolled Constable/GD with reference to domicile certificate issued by the authorities of the District- Adilabad (Telangana) needs to be verified in order to confirm its genuineness and also to rule out deviation, if any. Moreover, domicile certificate is mandatorily required to ascertain to be verified the fact that the individual has actually been enrolled in ITB Police Force against the quota prescribed for the actual residents of the State of the Telangana.

Contd.......2/-

## ఫేక్ సర్టిఫికెట్లతో ఆర్మీలో ఉద్యోగాలు

5లో

■ ప్రభాత సమాచారం, ఇచ్చోడ

■ ఎస్‌బీ అధికారుల ఎంక్వైరీలో తేలిన ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం ■ ఇప్పటి వరకు 14 మంది గుర్తింపు
■ విచారణ చేపట్టిన ఎస్‌బీ పోలీసులు ■ ఉద్యోగాలు పొందిన వారు తమ గ్రామస్తులు కాదంటున్న స్థానికులు
■ ఇస్లాంనగర్ కేంద్రంగా దందా ■ ఒకే గ్రామం నుండి 14 మందికి ధ్రువీకరణ పత్రాలు ■ ఎంక్వైరీలో ఫేక్ సర్టిఫికెట్ల రద్దు
■ మీ-సేవా కేంద్రంగా దందా ■ ముగ్గురిపై కేసు నమోదు ■ రెవెన్యూ అధికారుల పాత్రపైనా సందేహాలు..

నకిలీ ధృవపత్రాలతో ఆర్మీ ఉద్యోగాలు సాధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫేక్ సర్టిఫికేట్స్‌తో ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీసులు విచారణ చేపట్టారు. ఇప్పటికే ఈ ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సూరజ్ సహాని, గజేంద్రా, దిగ్విజయ్‌పై కేసు నమోదైంది. ఇచ్చోడ మండలం ఇస్లాంనగర్ కేంద్రంగా ఫేక్ సర్టిఫికెట్లు దరఖాస్తు చేశారు. ఆర్మీ ఉద్యోగాలకు నివాస ధ్రువపత్రాలు నకిలీవి ఇచ్చినట్లుగా గుర్తించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో పోలీసులు పూర్తి స్థాయి డేటాను సేకరిస్తున్నారు. అయితే ఏ మీ సేవలో దరఖాస్తు చేశారు.. అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. రెవెన్యూ అధికారుల నుంచి పూర్తి వివరాలు తీసుకున్నారు.



7

## 'ప్రత్యేక' పట్టింపేది?

■ కుభీర్ మండల వాసులతో అధికారుల 'జల'గాటం..
■ ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారులు
■ గ్రామాల్లో పర్యటనలు నిల్ ■ పేరుకుపోతున్న సమస్యలు
■ కుభీర్ మండలంలో అధికారులు.. ఉన్నా.. లేనట్లే..!
■ పట్టించుకోని పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు
■ అధికారుల పనితీరుపై ఇటీవల జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క సమీక్షా సమావేశంలో పేదవి విరిచిన ఎమ్మెల్యే..

పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం కొన్ని నెలల కింద ముగియడంతో గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాలకు మండల, డివిజన్ స్థాయిల అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించింది. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగులు, సిబ్బందితో పనులు చేయించాల్సి ఉంది. ప్రతీ వారం గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షించాలి.. అయితే అధికారులు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి ఇప్పటి వరకు తమకు కేటాయించిన గ్రామాలవైపు కన్నెత్తి చూడలేదు. కొందరు మొక్కుబడిగా పంచాయతీలోకి వెళ్లి సందర్శించినట్టు రిజిష్టర్‌లో సంతకం చేసి వెళ్తున్నారు తప్పితే ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముథోల్ నియోజకవర్గం కుభీర్ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా మండల, గ్రామ స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.



12

### పార్టీ విధేయులకు

## త్వరలో పదవులు

■ పార్టీ కోసం కష్టపడినవారికి సముచిత స్థానం కల్పిస్తాం
■ పార్టీని నమ్ముకుని పనిచేసే ప్రతీ కార్యకర్తకు పదవులు వెతుక్కుంటూ వస్తాయి..
■ ప్రతి పదవికి ముగ్గురి పేర్లు..
■ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
■ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్

కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, పార్టీకి విధేయులుగా ఉన్న వారందరికి త్వరలోనే నామినేటెడ్ పదవులతో సముచితస్థానం కల్పిస్తామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, పీసీసీ పరిశీలకులు తాహెర్ బిన్ హందాన్, చిట్ల సత్యనారాయణ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందు పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు సంతాప సూచకంగా మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడారు. పార్టీ పరంగా జిల్లాకు ఎంతో చరిత్ర ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎంతో మంది జాతీయ నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు.

### మ్యాంగో మార్కెట్‌లో

12లో

## విక్రయాలు ప్రారంభం

■ నెరవేరిన బెల్లంపల్లి మ్యాంగో మార్కెట్ కల..
■ ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్
■ మామిడికి మద్దతు ధరకు కృషి చేస్తానని రైతులకు హామీ



### ఉద్యమంగా జల

## వనరుల సంరక్షణ

■ నీటి బిందువు జల సింధువును ప్రతిష్టాత్మకం
■ సింగరేణిలో నీటి బిందువు-జలసింధువు ముమ్మరం..
■ 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు
■ ఇప్పటికే 20శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి
■ సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ - వివరాలు10లో

### తాగునీటి సమస్య

## తలెత్తకుండా చూడాలి

■ దహిగూడ పంప్ హౌస్‌ను తనిఖీ చేసిన కలెక్టర్
■ మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీటి నాణ్యతను సంబంధిత అధికారులు తప్పక పరిశీలించాలి
■ నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో వెంటనే బోర్‌వెల్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజర్షి షా

వివరాలు 2లో





# భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

## భూ భారతి చట్టంపై అవగాహన తప్పనిసరి : ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**తాంసి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

భూ భారతి చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా ఉండి భూమి లేని రైతులకు జిల్లాలోని భూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పురా తన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. భూసమస్యలు, భూ వివాదాలపై రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. అనంతరం మం డల ప్రజలు, రైతులు అట్నంగూడ గ్రామంలో పశువులకు తాగేందుకు నీళ్లు కూడా లేవని ఫిర్యాదు చేశారు. తాంసి మత్తడివాగులో పూడికతీత పనులు చేపట్టాలని మాజీ సర్పంచ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, ఆర్డీవో వినోద్ కుమార్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, మాజీ జడ్పీటీసీలు తాటిపల్లి రాజు, గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.







## కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మాదకద్రవ్యాలను పట్టుకోవడంలో, విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ మాదకద్రవ్యాలను నిర్మూలనకు దోహదపడుతున్న కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌అభినందించారు. సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయంలో కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను పిలిచి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. గామ శ్రీనివాస్ గత సంవత్సరం జిల్లాలో గంజాయి నిర్మూలన కృషి చేయడం జరిగిందని దానికి రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్ మరియు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా నగదు రివార్డును అందుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రోత్సహించి సిఫారసు చేసిన కారణంగా ఈ అవార్డు మరియు ఈ ప్రశంస లభించిందని గామ శ్రీనివాస్ తెలియజేశారు. సిబ్బంది ఇదేవిధంగా విధులు నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి, మాదక ద్రవ్యాలను అరికట్టడంలో తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజారక్షణలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరిని గుర్తించి తగిన సత్కారం అందజేస్తామని నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**



కొత్తగా నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో సోమవారం ప్రధాన కార్యదర్శి ని కలిసిన ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. అప్పుడు కలెక్టర్‌గా వరదల సమయంలో ద్విచక్రవాహనంపై తిరిగి జిల్లా ప్రజల్లో ఎంతో ధైర్యం నింపారని ఎమ్మెల్యే పాత రోజులను నెమరు వేసుకున్నారు. తాను సర్పంచ్ గా ఉన్నపుడు కలెక్టర్ గా పనిచేసిన రామకృష్ణరావు సేవలను కొనియాడారు. జిల్లాలో పనిచేసిన వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజలు నిర్భయంగా స్టేషన్‌కు రావాలి



### ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

పోలీసుల సేవలు పొందేందుకు ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లకు వెళ్లాలని, ఎలాంటి పైరవీలు లేకుండా పౌర సేవలు అందిస్తారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదులను పురస్క రించుకుని ఎస్పీ తన కార్యాలయంలో జిల్లాలోని ప లు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వెంటనే సంబంధిత స్టేషన్ సీఐ, ఎస్‌లకు ఫోన్‌లో మాట్లాడి బాధితుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అం దిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్‌లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలన్నారు. సీసీ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత ఉన్నారు.



## దహిగూడ పంప్ హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్

- మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీటి నాణ్యతను పరిశీలించాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

సోమవారం ఫిప్పల్ దరి గ్రామ పంచాయితీ పరిధిలోని దహిగూడ పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు సరఫరా అవుతున్నాయా, మోటార్లు సరిగా పనిచేస్తున్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా దహిగూడ పంప్ హౌస్ నుండి హత్తి గుట్ట, తిప్ప, లోహారా, ఖండాల, ఖానాపూర్, చిచ్ ధరీ, అల్లికోరి గ్రామాలకు నీటి సరఫరా జరుగుతున్నదని, వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోతే ప్రత్యామ్నాయంగా రెండు బోర్ వెల్స్ మంజూరు చేస్తే మిషన్ భగీరత నీళ్లు రానప్పుడు ప్రత్యామ్నాయం గా నీటి ఇబ్బంది ఉండదని ఎంపిడిఓ కలెక్టర్‌కు విన్నవించారు. పంచాయితీ ద్వారా గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని అన్నారు. యశ్వంత్ గూడ, రాజుగూడ, లోహరా బోర్ వెల్ ఏర్పాటు చేయుటకు మంజూరు చేయాలని తెలపగా జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం పంప్ హౌస్ లో ఏర్పాటు చేసిన రిజిష్టర్ లో వాటర్ కు సంబంధించిన వివరాల నమోదును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ నాగేశ్వర్ రావు, మిషన్ భగీరథ ఆదిత్య, ఖండాల పంచాయితి సెక్రటరీ అనిల్, తదితరులు ఉన్నారు.



## ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించండి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను నివేదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించి వివరాలను రిమార్కుల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయార్థం ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫోన్ కాల్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి, సమస్య నమోదుకు సంబంధించిన రసీదులను దరఖాస్తుదారులకు పంపించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇసుక రీచ్ ప్రారంభం

**చెన్నూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

జైపూర్ మండలం ఇందారం గ్రామ సమీప గోదావరి నది బ్రిడ్జి వద్ద జిల్లా ప్రజల సౌకర్యార్థం మరొక నూతన ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరకు మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, సమీప గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడీ జగన్ మోహన్ రెడ్డి, ఎంపిడిఓ జి సత్యనారాయణ, ఎంపీఓ బాపు రావు, పంచాయితీ కార్యదర్శి సుమన్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



**మందమర్రి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని పనులను నాణ్యతతో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా వేసవిలో వార్డుల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి వార్డులో రహదారుల నిర్మాణం, డ్రైనేజీలు నిర్మించాలని, తాగునీటి సరఫరా, వీధి లైట్లు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతపై రాజీపడోద్దని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ రాజలింగు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సలగుపల్లిలో ఆదివాసీల ధర్నా

**బెజ్జూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

సలగుపల్లి గ్రామంలో సోమవారం ఆదివాసీ మహిళలు ఇందిరమ్మ ఇళ్లను అనర్హులకు కేటాయించారని నిరసన ప్రదర్శన చేపట్టారు. సల్లుగుపల్లి గ్రామపంచాయతీ ఎదుట మహిళలు ధర్నా నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇందిరమ్మ కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, అనర్హులకు ఇల్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులు సైతం తమ గోడును పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అధికారులు వచ్చే వరకు ధర్నా విరమింప చేసేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. కార్యదర్శి ధర్మయ్య మహిళలతో మాట్లాడిన వినిపించుకో లేదనీ.. ధర్నా కొనసాగించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

## ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చట్ట వ్యతిరేకం

- ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేయడం చట్ట వ్యతిరేకమని, ర్యాగింగ్ చేయడం వల్ల సున్నిత మనస్తత్వం కలవారు దేశంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్ వైద్య కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులకు ర్యాగింగ్, మత్తు పదార్థాల వాడకం తదితర వాటిపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ర్యాగింగ్ ను ప్రోత్సహించకుండా ఉండాలని తెలిపారు. ర్యాగింగ్‌పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య విద్యార్థులు డ్రగ్స్‌కు గంజాయి లాంటి మత్తు పదార్థాల కు అలవాటు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సరైన సేవలను అందజేస్తుందని హామీ ఇచ్చారు. మహిళలు విద్యార్థినిలు ఎలాంటి అవసరం ఉన్న షీ టీం బృందాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, రెండో పట్టణ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర రావు, కళాశాల డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, కళాశాల అధ్యాపకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక చట్టాలపై ఐక్య పోరాటం



**నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

కార్మికులకు ఆలు కలిగించే చట్టాలు ఎన్ని తీసుకువచ్చిన వాటికి వ్యతిరేకంగా ప్రభుత్వాలపై పోరాటం చేద్దామని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు పేర్కొన్నారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో సమావేశం నిర్వహించి వచ్చే నెల ఒకటిన నిర్వహించి మే డే కార్మికుల దినోత్సవ విజయవంతం చేయడంపై చర్చించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని కార్మిక సంఘాల నేతలు కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విలాస్ రాజన్న మహిమూద్ విశాల్ రమేష్ గంగన్న లక్ష్మి ఇతరులున్నారు.

## 'వారిపై చర్యలు తీసుకోండి'

**నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని సాగర్ కాలనీ 67 నెంబర్ సర్వే నెంబర్లు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను కొందరు ఆక్రమించుకొని కొత్త వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారని బాధితులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 1993లో అప్పటి అధికారులు రిటైర్మెంట్ ఉద్యోగులకు ప్లాట్లను కేటాయించిందని వాటిని కొందరు ఆక్రమించుకొని సరిహద్దులు ఏర్పాటు చేసుకుంటున్నారని దీనిపై కోర్టులో ఆశ్రయించగా కోర్టు విచారణ జరుగుతున్న ప్లాట్లను ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలని ఉద్యోగులు బాధితులు కలెక్టర్కు విన్నవించారు. చర్యలు తీసుకుంటారని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ నాగరాజు రాజు లక్ష్మి ఉన్నారు.





### మందమర్రి విలేకరులకు జ్యోతిరావు పూలే

## జాతీయ ఐకాన్ అవార్డులు

**మందమర్రి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మందమర్రి మండలానికి చెందిన పాత్రికేయులు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకొని రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపుపొందారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిల్లి రవికిరణ్, మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ లు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు-2025ను అందుకున్నారు. ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయని అవార్డులు అందుకున్న పాత్రికేయులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... "ఈ గౌరవంతో మరింత బాధ్యతను పెంచింది. ప్రజల వాస్తవ పరిస్థితులను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం అందించేందుకు కృషి చేస్తాం" అని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా సామాజిక సేవా రంగంలో పట్టణానికి చెందినసతీష్‌ను సైతం మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 పురస్కారంతో సత్కరించారు. పట్టణ ప్రజలు, పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు అభినందించారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

**తాండూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ఆటోలో ఎక్కిన మహిళ ప్రయాణికురాలు హ్యాండ్ బ్యాగ్ ను మర్చి దిగి వెళ్లడంతో ఆటో డ్రైవర్ యోగేష్ బ్యాగును మహిళకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. మహిళా ప్రయాణికురాలు యోగేష్ ఆటో లో బెల్లంపల్లిలో ఎక్కి తాండూర్ ఐటీలో తన హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలో మరిచిపోయి దిగి వెళ్లిపోయింది. అది గమనించిన ఆటో డ్రైవర్ యోగేష్ హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న మహిళ ఆధార్ కార్డు ఆధారంగా మహిళకు సమాచారం ఇచ్చి బ్యాగు తిరిగి ఇచ్చి నిజాయితీని చాటుకున్నాడు. నిజాయితీని చాటుకున్న డ్రైవర్‌ను మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు హబీబ్ పాషా, ఉపాధ్యక్షులు చాంద్‌ఖాన్, పలువురు అభినందించారు.

## మెరిట్ విద్యార్థులకు సన్మానం

### రూ. 35 వేల పారితోషికం అందజేసిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభ గల 14 విద్యార్థులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ సన్మానించి, ప్రోత్సాహకంగా ప్రతి విద్యార్థికి రూ. 2500 పారితోషకాన్ని అందజేశారు. సోమవారం బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రతిభ సాధించిన 14 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున మొత్తం రూ.35 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతిభ గల విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. సాధించిన ప్రతిభను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతమైన విద్యార్థులను ఆయన అభినందించారు. దివంగత పద్మారెడ్డి జ్ఞాపకార్థంగా ఆమె కుమారుడు కృష్ణారెడ్డి ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున 14 మందికి రూ. 35 వేలు ఎమ్మెల్యే వినోద్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమరి సూరిబాబు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రూ.8 లక్షల విలువైన గంజాయి మొక్కలు స్వాధీనం

**ఇచ్చోడ, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చిన్న సల్యధా గ్రామానికి చెందిన చాహకటి సోనే రావు, దుర్వ జెగ్గెరావు, దుర్వ లవకుశ, అర్కా లక్ష్మణ్‌ల పంట చేనులో అక్రమంగా సాగు చేస్తున్న 8 లక్షల విలువ గల 180 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని వారిపైన కేసులు నమోదు చేసినట్లు ఇచ్చోడా సర్కిల్ ఇన్స్పెక్టర్ బిమేష్ తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు చిన్న సల్యధా గ్రామానికి వెళ్లి పంటచేన్లలో తనిఖీలు నిర్వహిస్తుండగా అంతర్గత పంటగా గంజాయిని సాగు చేస్తున్నారని గంజాయి మొక్కలతోపాటు వారందరినీ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లకు ప్రతినెల 12000 చెల్లించి జీవన భృతి కల్పించాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రవి డిమాండ్ చేశారు. సోమవారం బాసర మండల కేంద్రంలో ఆటో ర్యాలీ నిర్వహించి ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి వచ్చే నెలలో ఆకలి రాజ్యం బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు యజమానులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## 'వసూళ్లకు పాల్పడితే ఇక కటకటాలే'

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఈనెల 22వ రౌడీయిజం కేసులో క్రైమ్ నెంబర్ 117/25 సెక్షన్లు 308 (5), 115 (2), 351 (3), 3(5) బిఎన్‌ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని, ఆ కేసులో పరారీలో ఉన్నా షేక్ సర్దార్ ను అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. రౌడీయిజం చేస్తూ.. డబ్బులు వసూలు చేసిన కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధి తోళ్లవాగు సమీపంలో మూసివేసిన ఓ బారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని సీఐ అశోక్ సోమవారం తెలిపారు. ఆ బారు మూడు నెలలుగా మూసివేసి ఉంటుంది. భవనం నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాత్రూంలో కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. సుమారు 50 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి నాలుగు రోజుల క్రితం చనిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు.

# రుణాల చెల్లింపులతో బ్యాంకులు అభివృద్ధి

## జిల్లా సహకార అధికారి మోహన్




**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

బ్యాంకులలో ఖాతాదారులు తీసుకునే రుణాలు చెల్లింపులతోనే బ్యాంకులు అభివృద్ధి పథంలో నడుస్తాయని జిల్లా సహకార అధికారి(డీసీఓ) బి మోహన్ అన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరము-2025 సందర్భంగా యూనివర్సల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో బ్యాంకు చైర్మన్ వినయ్ కుమార్, ఇన్చార్జి సీఈఓ కెవి ఎస్ ఎన్ మూర్తితో కలిసి మాట్లాడారు. బ్యాంకులో తీసుకున్న రుణం రికవరీ వలన కలిగే లాభాల గురించి సభ్యులకు వివరించారు. బ్యాంకు చిన్న, మధ్య తరగతి ప్రజలకు అండగా ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ సదస్సులో బ్యాంకు డైరెక్టర్లు కేశవరావు, జి కృష్ణమూర్తి, ఆర్ ప్రసాదరావు, జె శ్రీదేవి, జి రాయలింగు, శ్రీ బి భాను ప్రకాష్, కె బక్కయ్య, కే రత్నం, కే సుశీల, ఎస్ విజయలక్ష్మి, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆసుపత్రిని పరిశీలించిన సింగరేణి సీఎంఓ



**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) డాక్టర్ రవి కిరణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఎంవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి సోమవారం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి డివైసీఎం మధుకర్, ఆస్పత్రి స్టాఫ్ ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు. సిబ్బంది, వైద్యుల కొరత సమస్యలను విన్నవించారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి సీఎంఓ డాక్టర్ రవికుమార్ ను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు కలిసి సన్మానించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రికి పురవైభవం కల్పించాలని కోరారు. బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ ను సందర్శించడానికి విచ్చేసిన కొత్తగూడెం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల ఓపిగ్గా విన్నారు. బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ లో డాక్టర్స్ ను ఫార్మసీ మెడికల్ సిబ్బంది కొరతను తీర్చాలనీ కోరారు. వైద్య నిపుణులతో వారానికి ఒకసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. కార్మిక కుటుంబాలకు తగిన వైద్య సదుపాయాలను కల్పించడానికి సీఎం హామీ ఇచ్చారు. సీఎంవోను కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయుసీ) సెంట్రల్ సెక్రెటరీ మిట్టపల్లి వెంకటస్వామి, బ్రాంచ్ ఇన్చార్జి చెప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఆసుపత్రి ఫిట్ కార్యదర్శి డి ఆర్ శ్రీధర్, బ్రాంచి సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి ఉన్నారు. బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి సీఎంవో డాక్టర్ కిరణ్ కుమార్ ఆసుపత్రిలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు, ఆస్పత్రి డివైసిఎం మధుకర్ ఆసుపత్రి సమస్యలపై విన్నవించారు. అన్ని వైపుల నుంచి సమస్యలను తెలుసుకున్న సీఎంవో రెండు మాసాల్లో ఏరియాస్పత్రిలో వైద్యుల కోరత, ఫార్మసీ, వైద్య సిబ్బంది, ప్రధానంగా వైద్య నిపుణుల నియమకంపై చర్యలు తీసుకుంటానన్నారు. ఆస్పత్రిలో మెడికల్ పరమైన వైద్య పరికరాలను సమకూర్చుతానన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

గ్రామ రెవెన్యూ సదస్సులను సమగ్రంగా, సమయానుసారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులు, గుర్తించిన సమస్యల వివరాలను మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పంచాయితీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ, టార్పాలిన్స్, గన్ని బ్యాగ్స్ తదితర సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాకు వర్ష సూచన ఉన్నందున, రైతులందరూ తమ ధాన్యాన్ని కాపాడుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సందర్శించి, చెరువుల ఎఫ్ టిఎల్ హద్దులను గుర్తించాలన్నారు. చెరువులు ఆక్రమణలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. రెవెన్యూ భూ రికార్డులను స్కాన్ చేసి, డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. వేసవి నేపత్యంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సవిత, స్వాతి, ఈడిఎం నదీమ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

**మందమర్రి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని యాపల్ ప్రాంతంలో జాతీయ రహదారి 363ను యాక్సిడెంట్ జోన్‌గా ప్రకటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఎండీ అబ్బాస్ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ... యాపల్ ప్రాంతంలోని ఐదు వార్డుల్లో సుమారు పదివేల జనాభా నివసిస్తున్నారని, యాపల్ ప్రాంతం నుండి బెల్లంపల్లి, మంచిర్యాలకు నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తున్నారని, బెల్లంపల్లి వైపు వెళ్లే వారు బస్ లో వెళ్లాలంటే 363 జాతీయ రహదారి దాటాల్సిందేనని, రోడ్డు దాటే క్రమంలో ఇప్పటి వరకు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కోసం జిల్లాలోని ఎన్ హెచ్ పిడిని కలిసి గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు 4 సార్లు వినతి పత్రాలు సమర్పించి నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతీయ రహదారిపై రోడ్డు దాటేందుకు వీలుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సాంబమూర్తి, వి నర్సయ్య, ఎస్ సంతోష్, బివి రాజిరెడ్డి, జి రవివర్మ, ఎండి కరీం పాషా, ఎన్ శ్రీధర్ పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహం, ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలలో ఉండి చదువుకొని ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అభినందించారు. గురుండ్ల రవీందర్, ఎన్ అభినయలకు కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, ఎస్సీ కార్పొరేషన్ డీడీ దుర్గాప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారులు మోసీన్ అహ్మద్, సుధా లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




Ministry of Home Affairs
Headquarters Inspector General, Spl (Ops), Border Security Force, CG
(Pers - Rectt Section)

BSP HS School Building,
Opp SBI Maroda-Utai Br
Risali Sector (Bhilai)
Distt-Durg (C.G)
Pin -490006

Dated, 23RD Dec' 2024

To

Roll No. - 4207004141
Name - SUNIL YADAV
F/Name - RAMANAND YADAV
Address - VILL ISLAM NAGAR POST ECHODA PS ECHODA DIST ADILABAD STATE TELANGANAN PIN 504307
State - Telangana Pin- 504307
E-mail ID - suniraj19891@gmail.com
Mobile No. - 7007486672

विषय:–सीमा सुरक्षा बल में आरक्षक(जीडी) पद के लिए चयन–2024
Sub:- SELECTION FOR THE POST OF CT (GD) IN BSF – 2024

कर्मचारी चयन आयोग परीक्षा–2024 के माध्यम से केंद्रीय सशस्त्र पुलिस बल, असम रायफल, राष्ट्रीय अन्वेषण एजेंसी और सचिवालय सुरक्षा बल में आरक्षक (जीडी) के पद के लिए आपके द्वारा किए गए आवेदन और कर्मचारी चयन आयोग के दिनाँक 13.12.2024 को घोषित परिणाम के संदर्भ में मुझे आपको सूचित करने का निर्देश हुआ है कि आपको सीमा सुरक्षा बल में आरक्षक (जीडी) के पद के लिए 7वें केंद्रीय वेतन आयोग की संशोधित वेतन तालिका स्तर–3 अर्थात रू. 21,700 से 69,100/– और केंद्र सरकार के कर्मचारियों को समय पर स्वीकार्य अन्य भत्तों के साथ निम्नलिखित नियमों एवं शर्तों के अधीन अस्थाई रूप से नियुक्त किया गया है:–

With reference to your application for the post of Constable (GD) in CAPFs, AR, NIA, and SSF through SSC Examination-2024 and result declared by SSC on dated 13/12/2024. I am directed to inform you that you have been provisionally selected for the post of Constable (GD) in BSF in Revised Pay matrix Level-3 of 7th CPC i.e. Rs. 21,700 to 69,100/- and other allowances as admissible to Central Govt. employees from time to time subject to following terms and conditions:-

# సర్టిఫి'కేటు'గాళ్లు




## నకిలీ సర్టిఫికెట్లతో ఆర్మీలో ఉద్యోగాలు

- ఎస్‌బీ అధికారుల ఎంక్వైరీలో తేలిన ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం ■ ఇప్పటి వరకు 14 మంది గుర్తింపు
- విచారణ చేపట్టిన ఎస్‌బీ పోలీసులు ■ ఉద్యోగాలు పొందిన వారు తమ గ్రామస్తులు కాదంటున్న స్థానికులు
- ఇస్లాంనగర్ కేంద్రంగా ఫేక్ సర్టిఫికెట్లు ■ వెలుగులోకి నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్ల వ్యవహారం..
- నకిలీ సర్టిఫికెట్లతో పలువురు ఆర్మీలో ఉద్యోగాలకు ఎంపిక ■ ఒకే గ్రామం నుండి 14 మందికి ధ్రువపత్రాలు
- ఎంక్వైరీలో ఫేక్ సర్టిఫికెట్ల రద్దు ■ ఓ మీ-సేవా కేంద్రం అడ్డాగా తతంగం నడిచినట్లు అనుమానం
- రెవెన్యూ అధికారుల పాత్రపైనా సందేహాలు.. ■ ఈ ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు
- ఈ వ్యవహారం వెనుక అసలు సూత్రధారులు ఎవరో? ■ ఇచ్చోడ మండలంలో కలకలం రేపుతున్న ఘటన

## Fake Certificates Scam For Army Jobs


GOVERNMENT OF TELANGANA

Application No
RC022411301776
Date : 16/10/2024

ENDORSEMENT

Your application dated 27/9/2024 for RESIDENCE CERTIFICATE was examined. After enquiry your request is not considered due to the following reasons and hence rejected.

REASONS: Rejected

Certified By
Name : Shri. Ch Satyanarayana Rao
Designation : Tahsildar
Mandal: Ichoda

To
Sri/Smt/Kumari : VIKASH YADAV
ADILABAD
Ichoda,Kokasmannur

This is a Digitally Signed Certificate, doesnot require physical signature. And this certificate can be verified at http://ts.meeseva.telangana.gov.in/ by furnishing the application number mentioned in the certificate.
Print

**ఇచ్చోడ, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

నకిలీ ధ్రువపత్రాలతో ఆర్మీ ఉద్యోగాలు సాధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫేక్ సర్టిఫికేట్స్‌తో ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీసులు విచారణ చేపట్టారు. ఇప్పటికే ఈ ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సూరజ్ సహాని, గజేంద్రా, దిగ్విజయ్‌పై కేసు నమోదైంది. ఇచ్చోడ మండలం ఇస్లాంనగర్ కేంద్రంగా ఫేక్ సర్టిఫికెట్లు దరఖాస్తు చేశారు. ఆర్మీ ఉద్యోగాలకు నివాస ధ్రువపత్రాలు నకిలీవి ఇచ్చినట్లుగా గుర్తించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో పోలీసులు పూర్తి స్థాయి డేటాను సేకరిస్తున్నారు. అయితే ఏ మీ సేవలో దరఖాస్తు చేశారు.. అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. రెవెన్యూ అధికారుల నుంచి పూర్తి వివరాలు తీసుకున్నారు. ఒక్క ఇచ్చోడలోనే కాదు రాష్ట్రంలోని వివిధ మీ సేవ కేంద్రాలను నుంచి వచ్చిన దరఖాస్తులు చేసినట్లు తేలింది. నిజామాబాద్ జిల్లా మునిపల్లి ఏరియాలో ఓ మీసేవతోపాటు పలు మీ సేవ సెంటర్ల నుంచి ఇచ్చోడ మండలం ఇస్లాంనగర్‌లో నివాసం ఉన్నటుగా ధ్రువపత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇటీవల


A-SECTION,O/O DCO

Through Registered Post/E-mail

Office of the Commandant, 17th Bn,
I.T.B. Police Force
Ministry of Home Affairs/Govt. of India
P.O. Reckong peo, Distt. Kinnaur(H.P) -172107
Email id:- itcell17thbn@itbp.gov.in

No./ITBP/17bn/Estt-3/C&A Verification Corres./2025 1833 Date-29.03.25

To
The District Magistrate,,
Distt- Adilabad,
State- Telangana, Pin Code-504001
E-Mail Id-collector_adbd-ts@nic.in

For necessary action as per rules
Addl. Collector (Rev.)

Subject:- Domicile verification for the recruitment of Constable (General Duty) in ITBP Force – regarding.

04 APR 2025
ADILABAD

Sir,

It is brought to your kind notice that DEEPAK KUMAR PATEL S/O SH. SUBHASH PATEL resident of VILLAGE- ISLAM NAGAR, PO- ICHHODA, PS-ICHHODA TALUKA BOATH, DIST-ADILABAD (TELANGANA) PIN CODE-504307 has been enrolled in in the Indo-Tibetan Border Police Force for the post of Constable (General Duty) and presently undergoing Basic Training.

2. With reference to Recruit Training Centre, Kimin letter No. 103-104 dated 19-03-2025, it has been informed that the above newly enrolled Constable has acquired certificate of character and residence certificate issued by the authorities of District – Adilabad (Telangana).

3. As such, identity of the above newly enrolled Constable/GD with reference to domicile certificate issued by the authorities of the District– Adilabad (Telangana) needs to be verified in order to confirm its genuineness and also to rule out deviation, if any. Moreover, domicile certificate is mandatorily required to ascertain to be verified the fact that the individual has actually been enrolled in ITB Police Force against the quota prescribed for the actual residents of the State of the Telangana.

Contd.......2/-




రిజెక్ట్ అయిన దరఖాస్తుల వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులు సూరజ్ సహాని, గజేంద్రా, దిగ్విజయ్ ఉత్తరప్రదేశ్‌లో చదివి ఇక్కడ నివాస ధ్రువ పత్రాలు కోసం దరఖాస్తు చేసినట్లు గుర్తించారు. ఇక్కడ ఎలాంటి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు జారీ చేయలేదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. పూర్తి వివరాల్లోకి వెళితే...

ఇచ్చోడ మండలంలోని ఇస్లాంనగర్ గ్రామం నుండి నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాలతో ఇండో టిబెటిన్ ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన వ్యవహారం కలకలం రేపుతుంది. మండలంలోని ఇస్లాంనగర్ గ్రామం నుంచి 14 మంది, కొకస్‌మన్నూర్ గ్రామం నుండి ఒక్కరు, సిరికొండ మండలంలోని పొన్న గ్రామం నుండి ఒక్కరు నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఆర్మీలో ఉద్యోగాలు సాధించడం మండలంలో కలకలం రేపుతుంది. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తదితర రాష్ట్రాల నుంచి కొందరు యువకులు ఇచ్చోడ మండలంలోని ఇస్లాంనగర్, కొకస్ మన్నూర్, సిరికొండ మండలంలోని పొన్న గ్రామం నుంచి స్థానికంగా ఉంటున్నట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఇండో టేబిటన్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కాగా సదరు ఎంపికైన వారి సర్టిఫికెట్లను ఎస్‌బీ పోలీసులు ఎంక్వైయిరీ కోసం గ్రామాల్లోకి రాగా తమ గ్రామాల నుంచి ఎవరూ కూడా ఆర్మీకి ఎంపిక కాలేదని గ్రామస్తులు తెలపడంతో ఈ వ్యవహారం అంతా బయటకు వచ్చింది. ఒక్క ఇస్లాంనగర్ గ్రామం నుంచి 14 మంది వ్యక్తులు సూరజ్ సహాని, బిపిన్ యాదవ్, అతుల్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్ పాటిల్, అంకిత్ పటేల్, దీపక్ కుమార్ పటేల్, జైనూల్ అభిదునఖన్, మిరాజ్ అన్సారీ, అసద్ ఖాన్, వినయ్ వర్మ, నాగేంద్ర యాదవ్, ఆబిద్ ఖాన్, శుభాందుబే, కుల్దీప్ తివారీలు నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. సదరు వ్యక్తుల యొక్క నివాస ధ్రువీకరణ పోలీసులు రెవెన్యూ కార్యాలయంలో ఎంక్వైరీ చేయగా నకిలీ ధ్రువీకరణాలుగా నిర్ధారణ కావడంతో రెవెన్యూ అధికారులు వాటన్నింటిని రిజెక్టు చేశారు. కొకస్‌మన్నూర్ గ్రామం నుండి సందీప్ కుమార్, మండలం పొన్నా గ్రామం నుండి రోహిత్ బాబులు నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొంది ఆర్మీ ఉద్యోగాలకు ఎంపిక కాగా ఎస్‌బి పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం బయటకు రావడంతో ఆయా గ్రామాలలో అలజడి రేకుంది. నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించిన ఉద్యోగాలు పొందిన సదర వ్యక్తులు ఎవరు కూడా తమ గ్రామాలలో లేరని గ్రామస్తులు చెబుతున్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాల సృష్టి వెనుక ఎవరు ఉన్నారన్నది ఇప్పటివరకు తేలని వ్యవహారంలో ఉంది తీరా చూస్తే సదరు వ్యక్తుల ఇతరుల ధ్రువీకరణ పత్రాలను ఫోర్జరీ చేసి నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించినట్లు ఏర్పడుతుంది. ఈ వ్యవహారం వెనుక మండల కేంద్రంలోని ఒక మీ-సేవా సెంటర్ నుంచి మొత్తం వ్యవహారం నడిచినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారనేది పోలీసులు త్వరగతిన విచారణ నిర్వహించి తమ గ్రామం పేరిట తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం...

తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నకిలీ పత్రాలు సృష్టించి ఉద్యోగాలు సాధించినట్లు తమ దృష్టికి వచ్చింది. ఈ విషయమై విచారణ చేపట్టాలని స్థానిక తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశాం.

-వినోద్ కుమార్, ఆర్డీవో

### నకిలీ ధ్రువీకరణ పత్రాలను రిజెక్ట్ చేశాం



మండలంలోని ఇస్లాంనగర్ గ్రామం నుంచి 14 మంది వ్యక్తులు నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొందినట్లు తమ విచారణలో తేలడంతో ఆ 14 మంది సర్టిఫికెట్లను రిజెక్ట్ చేసినట్లు తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఇందులో కొంత మంది నివాస ధ్రువీకరణ పత్రాలను సదరు వ్యక్తులు ఫోర్జరీ చేసి నకిలీగా సృష్టించినట్లు తమ విచారణలో తేలగా వాటిని అన్నింటిని రిజెక్ట్ చేయడం జరిగిందని మరికొంత మంది సర్టిఫికెట్లపై విచారణ నిర్వహిస్తున్నామని విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తాం..

-తహసీల్దార్ సిహెచ్ సత్యనారాయణ

## 'పల్లెల అభివృద్ధే ధ్యేయం'

**బెజ్జూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మారుమూల పల్లెల అభివృద్ధే ప్రభు త్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. మండలంలోని కొత్త గూడలో సోమవారం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లు, యువతకు ఉద్యోగాలు, రాజీవ్ యువ వికా సంతో రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అనంతరం పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, టీపీసీసీ మెంబర్ అర్షద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీవర్ధన్, నాయకులు జగ్గాగౌడ్, విశ్వేశ్వర్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ లైన్ కోసం వినూత్న నిరసన

**తిర్యాణి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

తిర్యాణి మండలం గోవెన పంచాయతీ పరిధిలోని నాయకపుగూడకు విద్యుత్ లైన్ వేసేందుకు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేంకు జిల్లా కేంద్రంలోని డీఎఫ్‌వో కార్యాలయం ఎదుట సోమవారం వినూత్నంగా నోటిపై చేతులు పెట్టుకుని మౌనంగా నిరసన తెలిపారు. 60 ఏళ్లుగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అటవీ అధికారులు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.



## కర్రెగుట్టలో కూంబింగ్ ఆపాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

కేంద్రప్రభుత్వం చర్చలకు స్పందిస్తే మేము కూడా సిద్ధమేనని సీపీఐ మావోయిస్టు పార్టీ ప్రకటించినందన కర్రెగుట్టలో చేపట్టిన పోలీ సుల కూంబింగ్ ఆపాలని శాంతి చర్చల కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఆత్రం భుజంగ్గారావు, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ బానోత్ రామారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జమ్మూకశ్మీర్లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నామని తెలిపారు. 'ఆపరేషన్ కగార్' అంతర్యుద్ధాన్ని కేంద్రం మానుకోవాలన్నారు. నక్సలైట్ల హింసలో, పోలీసుల ఎన్ కౌంటర్లో, ఉగ్రవాదుల కాల్పుల్లో సామాన్య ప్రజలు సమిధలు అవుతున్నారన్నారు. కర్రెగుట్టలో పోలీసులు చేపట్టిన కూంబింగ్తో ఆదివాసీ గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు.



# భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

**భూభారతిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి**

**భూభారతి అవగాహన సదస్సులో కుమరంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**దహెగాం, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. దహెగాం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రారంభించిందన్నారు. ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు భూమి ఎంతో ముఖ్యమని, ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు వీలుందన్నారు. భూ భారతి చట్టంలో అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలను జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కరిస్తామని, రికార్డుల్లో తప్పులు ఉంటే సరిచేసేందుకు అవకాశం ఉందని, ముఖ్యంగా భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ చాలా కీలకమని వివరించారు. తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే ఆర్డీవో అధికారి, సబ్ కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని, అక్కకా న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందచవ్చని తెలిపారు. ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు ద్వారా గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ చట్టం రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 18 రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని వివరించారు. పార్ట్–బిలో పెండింగ్‌లో లేని భూమికి పరిష్కారం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం దిశగా భూ భారతి చట్టంను రాష్ట్ర రూపొందించిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, వ్యవసాయ సంచాలకులు మనోహర్, తహసీల్దార్ కవిత, వ్యవసాయాధికారులు, రెవెన్యూ సిబ్బంది, మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, మాజీ జడ్పీటీసీ శ్రీరామరావు, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర నిధులతోనే జాతీయ రహదారుల నిర్మాణం

**చెన్నూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే జిల్లా కేంద్రానికి నాలుగు వైపులా జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే నెంబరు 63 జగ్దల్‌పూర్ టూ నిజామాబాద్ పనులను పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ రహదారికి నిజామాబాద్ జిల్లా ఆర్మూరు నుంచి మంచిర్యాల వరకు రూ. 3376 కోట్లతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టిందన్నారు. మరో వైపు శ్రీరాంపూర్ నుంచి కొమురంభీం జిల్లా వాంకిడి వరకు నేషనల్ హైవే 363 రూ. 2497 కోట్లతో అమెరికా స్థాయి రోడ్లను తలపించేలా కేంద్రం చేపట్టిందన్నారు. మరో వైపు జిల్లా కేంద్రం నుంచి జైపూర్ మీదుగా వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు రూ. 2606 కోట్లతో ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే మంచిర్యాల నుంచి వరంగల్ వరకు 2 గంటల్లో చేరుకోవచ్చన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి పనులను తామే చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాయని, వీటిని ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పట్టణాధ్యక్షుడు తిరుపతి, రాజశే ఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణతోనే ఉపాధి అవకాశాలు

**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

నైపుణ్య శిక్షణతోనే ఉపాధి అవకాశాలు ఉంటాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో టాస్క్ ద్వారా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యం అందిస్తామన్నారు. శిక్షణ మొదటి విడత లో 40 మంది నిరుద్యోగ యువత ఎంపికయ్యారన్నారు. శిక్షణలో సీ, సీప్లస్‌ప్లస్, జావా, పైథాన్, అప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం నైపుణ్యత గల వారికి ఉద్యోగావకాశాలు అందించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీవో శ్రీకాంత్‌స్నేహ, స్టేట్ కో ఆర్డినేటర్ నవీన్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ పాల్గొన్నారు.




## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి




**కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

వచ్చే నెల 20న చేపట్టే సార్వత్రిక సమ్మెను అంతా కలిసి విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పిలుపునిచ్చారు. సోమవారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. నాలుగు బార్ కోడ్ విధానాలను వెంటనే రద్దు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, నాయకులు గౌస్, సంజీవ్, రాజు, సమ్మయ్య, మురళి, నగేష్ పాల్గొన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మె మే 20న నిర్వహిస్తున్నట్టు, ఇందుకు అంతా పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చాంద్ పాషా, కార్మిక సంఘాల నాయకులు సత్యనారాయణ, సుధాకర్,కృష్ణమాచారి, తిరుపతి, పోచన్న, భీంరావు, కార్మికులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సీఎమ్ఓ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం ఎప్పటికపుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని నూతన సీఎమ్ఓ డాక్టర్ కిరణ్ రాజ్ అన్నారు. సోమవారం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. డివైసీఎంఓ డాక్టర్ ప్రసన్న కుమార్‌తో కలిసి ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బంది, యూనియన్ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎమ్ఓ కిరణ్ రాజ్ మాట్లాడారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సింగరేణి ఆసుపత్రులను ముందుకు తీసువెళ్లనున్నట్లు పేర్కొన్నారు. పలు ఏరియాలో ఉన్న ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కోసం,మెరుగైన వైద్య పరికరాల కోసం ప్రతిపాదనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, రోగులతో ఫ్రెండ్లీ ట్రీట్మెంట్ అందించాలని సూచించారు.

**మెడికల్ బోర్డు అవినీతిపై ఉక్కుపాదం...**

మెడికల్ బోర్డు అవినీతితో వైద్యులకు, ఉద్యోగులకు ఏమైనా సంబంధం ఉన్నట్లు ఉపేక్షించేది లేదని, వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సింగరేణి విజిలెన్స్, సెక్యూరిటీ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిఘా ఉందన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అదనపు కల్టెర్ దీపక్ తివారి అన్నారు. కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలసి అర్జీదారుల నుంచి సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని రవిచంద్ర కాలనీకి చెందిన పర్చుకి శారద తాను ఎంబీఏ చదివి వాహన ప్రమాదంలో గాయాలపాలై ఇంటి వద్దన ఉంటున్నానని, జిల్లా కేంద్రంలోని ఏదైనా కార్యాలయంలో ఉపాధి అవకాశం కల్పించాలని అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లికి చెందిన కోటేష్ తాను తెలంగాణ మైనార్టీ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగానికి ఒప్పంద పద్ధతిన దరఖాస్తు చేసుకున్నానని మెరిట్‌లో ఉన్నా ఉద్యోగం రాలేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం సాండ్‌గాం గ్రామానికి చెందిన పులి బాపు, రెబ్బెన మండలానికి చెందిన సుమన్‌బాయి వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని, కౌటాల మండలం సాండ్‌గాం గ్రామానికి చెందిన మీరాబాయి వింతంతు పింఛన్ ఇప్పించాలని అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటకు చెందిన లచ్చు తనకు గ్రామ శివారులో ఉన్న పట్టా భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి పట్టా పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## చికిత్స పొందుతూ ఒకరి మృతి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకా పల్సితాండకు చెందిన జాదవ్ మనోజ్ (38) రిమ్స్ లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందినట్లు టూటౌన్ ఏఎస్సై ఖైసర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో మనోజ్ మనస్తాపం చెంది ఆదివారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు రిమ్స్ ఉదయం చేర్పించగా, రాత్రి మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య జయశ్రీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు వివరించారు.



# 'ప్రత్యేక' పట్టింపేదీ?

- కుభీర్ మండల వాసులతో అధికారుల 'జల'గాటం
- ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారులు
- గ్రామాల్లో పర్యటనలు నిల్.. పేరుకుపోతున్న సమస్యలు
- కుభీర్ మండలంలో అధికారులు.. ఉన్నా.. లేనట్లే..!
- పట్టించుకోని పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు
- అధికారుల పనితీరుపై ఇటీవల జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క సమీక్షా సమావేశంలో పేదవి విరిచిన స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్..



**కుభీర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం కొన్ని నెలల కింద ముగియడంతో గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాలకు మండల, డివిజన్ స్థాయిల అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించింది. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగులు, సిబ్బందితో పనులు చేయించాల్సి ఉంది. ప్రతీ వారం గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షించాలి.. అయితే అధికారులు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి ఇప్పటి వరకు తమకు కేటాయించిన గ్రామాలవైపు కన్నెత్తి చూడలేదు. పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించి 4 నెలలవుతున్నా వారు గ్రామ సందర్శనలు చేపట్టడం లేదు. కొందరు మొక్కుబడిగా పంచాయతీలోకి వెళ్లి సందర్శించినట్టు రిజిష్టర్‌లో సంతకం చేసి వెళ్తున్నారు తప్పితే ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముథోల్ నియోజకవర్గం కుభీర్ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా మండల, గ్రామ స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతీ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రతి రోజు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

**ప్రజా ప్రతినిధుల వద్దకు పరుగులు తీస్తున్న ప్రజలు...**

ఇటీవల మండల కేంద్రమైన కుభీర్‌లోని కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బందులలను కాలనీ వాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డిని కలిసి సమస్య విన్నవించారు. ఆయన స్పందించి వెంటనే బోరు బండిని పంపించి బోర్ వేయించి మోటర్ సైతం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. అదే విధంగా మరో కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ పంచాయతీ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ప్రజా ప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తేవడంతో స్పందించిన అధికారులు బోరు వేయించి వాటర్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. ఇదే సమస్య దీక్ష చేయడానికి ముందు సమస్య పరిష్కరిస్తే బాగుండేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని జాంగాం గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు గ్రామంలో వస్తున్న లీకేజీల వల్ల నీళ్లు నేల పాలవుతున్నాయి మురికి కాల్వల నుండి పైప్ లైన్లు ఏర్పాటు చేయడంతో లీకేజీ ఏర్పడి నీళ్లు కలుషితమై రోగాల పాలు అవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సంవత్సరాల తరబడి లీకేజీలు ఏర్పడ్డ రిపేరు చేయకపోవడం గమనార్హం. సంబంధిత పంచాయతీ అధికారి విధులకు సక్రమంగా హాజరు కాకుండా గ్రామ సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏదో వారానికి ఒకసారి వస్తు రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్తున్నారే తప్ప గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఎంపీడీవో నవనీత్ కుమార్ కలిసి విన్నవించారు. అయినా పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ పనితీరులో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీలకు మరమ్మతు



చేయించండి సార్ అంటే రిపేర్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేస్తారని మేమెందుకు చేస్తామని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ సమస్యను పరిష్కరించడానికి నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత సెక్రెటరీపై అధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**మండల అభివృద్ధి అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామాల్లోనే సమస్యలు తీవ్రం...**

మండల అభివృద్ధి అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామాలలోని సమస్యలు తీవ్రంగా ఉన్నాయి మండల కేంద్రమైన కుభీర్‌తో పాటు మండలంలోని జాంగాం తదితర గ్రామాలకు మండల అభివృద్ధి అధికారి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నారు. అయితే స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఊరికే కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి ఇక్కడ చూసిన చెత్తకుప్పలే దర్శనమిస్తాయి మండల అభివృద్ధి అధికారి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న గ్రామ పంచాయతీల పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామపంచాయతీలలో పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లేనా..?**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉన్నాయి జిల్లాలోని కుభీర్ మండలం పెద్ద మండలంగా ఉంది. అయితే స్థానిక అధికారులు సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో మండలం సమస్యలతో శతమాతమవుతోంది. ఉన్నతాధికారులు పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉండడంతో స్థానిక అధికారులకు తమకేమీ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మండల సమస్యలపై ఆరా తీస్తే అధికారులు శ్రద్ధతో సమస్యలను పరిష్కరిస్తారని పలువురు స్థానికులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులే పట్టించుకోకపోవడంతో కింది స్థాయి అధికారులు హిస్టరీలో వివరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల సమస్యలపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



**అధికారుల పనితీరుపై మండిపడుతున్న ప్రజాప్రతినిధులు..**

మండలంలో ఏ గ్రామంలో సమస్య ఏర్పడ్డ స్థానికులు ముందుగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. అయితే అధికారులు సమస్య వింటున్నారే తప్ప పరిష్కార మార్గం చూపకపోవడంతో అధికారుల పనితీరుపై స్థానిక నాయకులు మండిపడుతున్నారు. ఇటీవల కొందరు ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో నవనీత్ కుమార్‌ను కలిశారు.. పలు సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కరించాల్సిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నాయకులు అధికారి పనితీరుపై మండిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## ఈ విషయం నా దృష్టికి రాలేదు..

**ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ శంకర్**

ఎంపీడీవో నవనీత్ కుమార్ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న గ్రామ పంచాయతీలలో సమస్యలు ఉన్న విషయం నా దృష్టికి రాలేదు. కుభీర్‌లో నీటి సమస్య ఏర్పడిన విషయం నా దృష్టికి వచ్చింది. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాము.. కానీ జాంగాం గ్రామంలో నీటి సమస్య నా దృష్టికి రాలేదు. విధులపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పకుండా తీసుకుంటాం.. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూసి సహించేది లేదు.

# గల్ఫ్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి




నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి మత్యువాత పడిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, వారికి ఆర్థిక సామాజిక బాధ్యత క ల్పించాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎన్నారై రాష్ట్ర సలహా మండలి సభ్యులు, ప్రవాసీమిత్ర కా ర్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశ్ పరికిపండ్ల అన్నారు. సోమవారం అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్లో బాధిత కుటుంబ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గల్ఫ్ జేఏసీ, ప్రవాసీమిత్ర లేబర్ యూనియన్ ఫోరం, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లిన వలస కార్మికుల హక్కులను పరిరక్షించేలా చట్టాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, ప్రముఖ నవలా రచయిత టి.సంపత్ కుమార్, ఆకుల సుదర్శన్, సీపీఐ కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి, సంఘం జిల్లా ప్రతినిధులు కొమ్ము గీత, శశిమాల, రేఖ, వాసవి పాల్గొన్నారు.



## పోలీసుల కుటుంబాలకు
# అండగా ఉంటాం

ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

విధి నిర్వహణలో మరణించిన పోలీసుల కుటుంబాల అండగా ఉంటామని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నా రు. ఇటీవల గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టే బుల్ ఎండీ బషీరుద్దీన్ కుటుంబ స భ్యులకు సోమవా రం జిల్లా కేంద్రంలో రూ.8లక్షల విలువైన భద్రత చె క్కు అందించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెని ఫిట్స్ అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ రాణాప్రతాప్, పోలీసు సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి, ఆర్ఐలు పెద్ద న్న, అంజన్న, నాగుల్ మీరా, ఏవో శ్రీనివాస్, వర్మ పాల్గొన్నారు.

## ఆటో ఆకలి కేకలు మహాసభను
# విజయవంతం చేయాలి

బోథ్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమ వారం సాయంత్రం ఆటో యూనియన్ ఆధ్వ ర్యంలో మే 27వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కులో నిర్వహించనున్న ఆటో ఆకలి కేకలు మహాస భను విజయవంతం చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షు డు మంద రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ 2023 ఎన్నికల మేనిఫె స్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ లను వెంటనే నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. అంతే గాకుండా కాంగ్రెస్ ప్రభు త్వం తీసుకువచ్చిన మహాల క్ష్మి పథకం వల్ల ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయి ఆటో కిస్తీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందు లతో ఆత్మహత్యలు చేసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ తమ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు మహాలక్ష్మి ఎ పథకానికి ప్రత్యామ్నాయంగా సంవత్సరానికి 12,000 రూపా యలు ఇస్తామని ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తా మని నమ్మబలికి మోసం చేశారన్నారు. కార్య క్రమంలో బోథ్ మండల ఆటో యూనియన్ అధ్యక్షులు సాకేత్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న కళేబరాలు

నేరడిగొండ, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

మనిషి కళేబరాలు రోడ్డుపైన కనిపించ డంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నేరడిగొండ మండలం లోని నారాయణ్‌పూర్ గ్రామ సమీపంలో నిర్మల్ ఘాట్ రోడ్డు వద్ద మనిషి కళేబరాలు పడి ఉన్నాయి. మనిషి పుర్రె భాగము, నడుము, రెండు కాళ్ల భాగం కింది దవడభాగం, చేతి ఎముకలు మొదలగు కళేబరాలు ఉండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# అకాల వర్షం.. అపార నష్టం

ఖానాపూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

జిల్లాలోని పలు మండలాల్లో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి అపారనష్టం సంభవించింది. ఖానాపూర్ మండలంలోని బావాపూర్ (ఆర్) తండాకు చెందిన లావుడ్య చిన్నిబాయి ఇంటి పైకప్పు ఎగిరిపోవ డంతో పాటు పశువుల కొట్టం కూలిపోయింది. విద్యుత్ స్తంభం విరిగిపడి తీగలు తెగిపోయాయి. సారంగపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన జొన్న, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. మార్కెట్ యార్డులో కుప్పలు వేసి తరలించడానికి సిద్ధంగా ఉన్న జొన్న, మొక్కజొన్న సంచులు తడిసిపోయాయి.

# నిరంతర సాధనతోనే కళల్లో ప్రావీణ్యం



ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

నిరంతర సాధనతోనే కళల్లో ప్రావీణ్యం సాధ్యమని డీఈవో శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాల కేంద్రంలో వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో భాగంగా బాల కేంద్రంలో అందజేస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇటీవల జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన పలు వురు బాలకేంద్రం చిన్నారులను సన్మానించారు. ఇందులో బాల కేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవి, తల్లిదండ్రుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



## టీపీసీసీ పరిశీలకుడు జంగ రాఘవరెడ్డి

బెల్లంపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజ లకు అందేందుకు కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ పరి శీలకుడు మంచిర్యాల జిల్లా ఇన్చార్జి జంగ రాఘవరెడ్డి అన్నా రు. బెల్లంపల్లి ఆర్పి గార్డెన్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. పార్టీ శ్రేణులు ఐక్యమ త్యంతో ఉంటేనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతాయని విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రజా పాలన పథకాలు ప్రతి పేదవాడికి దక్కే విధంగా కార్యకర్తలు నాయకులు పాటు పడాలని ఉద్బోధించారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. గ్రూపులకు తావు లేకుండా పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. డిసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జై బాబు, జై భీమ్, జై సంవిధానం కార్య క్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేపించారు. కాశ్మీర్‌లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతికి రెండు నిమిషాలు మౌన పాటించారు. అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీపై కేసీఆర్ అనుచిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలను సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి పేదవాడికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవారికి సన్న బియ్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. సమావేశంలో టిపిసిసి నెంబర్లు, తాజా మాజీ ప్రజాప్రతిని ధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి



ఉట్నూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు . సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. పెంబి మండలం గుమ్మనా గ్రామానికి చెందిన టెకం భీంరావ్ తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కలిపించమని,తాండూర్ మండలం కిష్టపట గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ అటవీ హక్కుల చట్టం కింద పట్టా మంజూరు కల్పించమని కోరారు. పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పివో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఎపిఓ ఏపీజీ మెస్రం, ఏఓ దామోదర స్వామి మనోహర్ ,ఈ ఈ తనజీ, పి హెచ్ ఓ సందీప్ కుమార్, మేనేజర్ శ్యామల డిపిఓ ప్రవీణ్ జేడీఎం నాగభూషణం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి కృషి

దండేపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కే.ప్రేమసాగర్ రావు అన్నారు. మండలంలోని నంబాల గ్రామంలో సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ఐక్యతగా చందాలు పోగు చేయడం, దానికి తోడు దేవాదాయ శాఖ నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. నంబాల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని, ఆలయ అభివృద్ధి కూడా కేటాయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న
# జర్నలిస్టు కాలనీ స్థలాలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు స్థలాన్ని ప్లాట్లుగా విభజించి హద్దు రాలను ఏర్పాటు చేసి కబ్జా చేసేందుకు చేస్తున్న ప్రయ త్నాలను అరికట్టి అర్హత అవకాశం ఉన్న జర్నలిస్టులకు స్థలాలు కేటాయించాలని కోరుతూ బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం ఆర్డీవో కార్యాలయం లో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తినే నమ్ముకుని విధులు నిర్వహిస్తున్న సీనియర్ పాత్రికేయులకు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు అందరికీ సంబంధిత జర్నలిస్టు కాలనీలో స్థలాలు కేటాయించి గృహములు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు.



# నన్నెవరూ ఆనందపరచలేదు..



స్టార్ నటి శృతిహాసన్ తన ప్రేమ, పెళ్లి గురించి మరోసారి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. అంతేకాదు తన పేరెంట్స్ డివోర్స్ కారణంగా తాము ఎదుర్కొన్న అవమానాలను షేర్ చేసుకుంది. ముఖ్యంగా లవ్ స్టోరీస్, బ్రేకప్స్ వల్ల చాలా స్ట్రగుల్ అయ్యానని, తన జీవితంలోకి వచ్చిన వారెవరు ఆనందాన్ని ఇవ్వలేకపోయారని తెలిపింది. ఈ మేరకు తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటి.. 'నా లైఫ్ లో అత్యంత బాధపడిన సందర్భం లేదు. నాకెంతో ఇష్టమైన వారిని కూడా బాధపెట్టాను. వారికి జీవితాంతం సారీ చెబుతూనే ఉంటా' అని చెప్పింది. ఇక ప్రతి ఒక్కరికి లవ్ ఫెయిల్యూర్ స్టోరీ ఉంటుందని, తనకు కూడా చాలా బ్రేకప్ స్టోరీలున్నాయని చెప్పింది. అయితే బ్రేకప్ తర్వాత దాని గురించి ఆలోచించనని, 'ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్?' అంటూ అడుగుతుంటారని తెలిపింది. కానీ తన దృష్టిలో బ్రేకప్ కేవలం నంబర్ మాత్రమేనని చెప్పేసింది. కొన్నిసార్లు ఇతరుల మాటలు బాధపెడుతుంటాయని, తాను కూడా మనిషినేనని చెప్పింది.ఇక 'గబ్బర్‌సింగ్' సినిమా తన కెరీర్ కు బూస్ట్ ఇచ్చిందని, అంతకుముందు తనను ఐరన్ లెగ్ అంటూ ట్రోలింగ్ చేశారని వాపోయింది. ఫెయిల్ అయిన సినిమాల్లో హీరోను కాకుండా కేవలం తనను మాత్రమే టార్గెట్ చేయడం బాధకరమని చెప్పింది. 'గబ్బర్‌సింగ్' తర్వాతే నా కెరీర్ ఊపందుకుంది. అయినా నేను నాకు నచ్చిన సినిమాల్లోనే నటించాలనుకుంటున్నా అంటూ చెప్పకొచ్చింది.



## అడ్వాన్స్ బుకింగ్స్‌లో దుమ్మురేపుతున్న హిట్ 3..

నాని 'హిట్3' ఫీవర్ పీక్స్ కి చేరుకుంది. మరో 3 రోజుల్లో విడుదల కానున్న నేపథ్యంలో సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ సందడి మొదలైంది. ఊహించని రేంజ్ లో ఈసినిమా ప్రీ సేల్ బుకింగ్స్ జరుగుతున్నాయి. ఇప్పటికే బుక్ మై షోలో 50K పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ అద్భుతమైన ముందస్తు అమ్మకాలు సినిమా ప్రేక్షకుల దృష్టిని ఎంతగా ఆకర్షించిందో చూపిస్తున్నాయి. పలు నివేదికల ప్రకారం.. ఏప్రిల్ 25న, 10,070 టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఆ తర్వాత ఏప్రిల్ 26న 16,070 టిక్కెట్లు, 27న 24,140 టిక్కెట్లకు పెరిగింది. మొత్తం 50వేల పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఇంకా ఈ సంఖ్య పెరుగుతూనే ఉంది. దీనికి తోడు నార్త్ అమెరికాలో కూడా ప్రీ సేల్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఓవర్ సీస్ లో ఈ సినిమా ప్రీ సేల్ బిజినెస్ $225Kకి చేరుకుంది. దీంతో దేశీయ, అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద హిట్ 3 తన ఆధిపత్యం కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం అవుతోంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాని రూత్ లెస్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, సాంగ్స్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ చేశాయి. ఇందులో నాని జోడీగా శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. వీరిద్దరి ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఫిదా చేస్తోంది.



## సేతుపతి సినిమాపై పూరీ అదిరే అప్డేట్..

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తన తదుపరి ప్రాజెక్టు కోసం కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతితో చేతులు కలిపారు. ప్రస్తుతం సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న చిత్రబృదం.. మూవీకి సంబంధించిన కాస్ట్ ని ఒకరి తర్వాత ఒకరిని పరిచయం చేస్తున్నారు. తాజాగా మరో స్టార్ యాక్టర్ ఈ ప్రాజెక్ట్ లో బాగమైనట్లు తెలిపారు. కన్నడ డైనమిక్ యాక్టర్ విజయ్ కుమార్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. నటుడు విజయ్ కుమార్ ఒకప్పుడు కన్నడలో అనేక సూపర్ హిట్ చిత్రాలు చేశారు. దునియా, చందా, జంగ్లీ, జానీ మేరా నామ్ ప్రీతి మేరా కామ్, జయమ్మన మగా, మాస్తీ గుడి, సలగ, భీమా చిత్రాలలో ఆయన నటనకు ప్రసిద్ది చెందారు. అంతేకాదు విజయ్ కుమార్ కి ఉత్తమ నటుడిగా కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డు, ఫిల్మ్ ఫెయిర్ అవార్డులు దక్కాయి. నటుడిగా మాత్రమే కాదు డైరెక్టర్ గా కూడా పేరు తెచ్చుకున్నారు. 2024 లో విడుదలైన 'భీమా' సినిమాలో మెయిన్ లీడ్ గా నటించడంతో పాటు దర్శకత్వం చేశారు. ఇప్పటికే ఇందులో సీనియర్ నటి టబు ఫీమేల్ లీడ్ గా నటించనున్నట్లు అనౌన్స్ చేశారు. అయితే టబు పాత్ర నెగిటివ్ షెడ్ లో ఉండనున్నట్లు సమాచారం. జూన్ లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స బ్యానర్ పై చార్మీ, పూరి జగన్నాథ్ కలిసి నిర్మిస్తున్నారు

# ఉద్యమంగా జల వనరుల సంరక్షణ



## సీఎండీ బలరామ్



- నీటి బిందువు జల సింధువును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- సింగరేణిలో వ్యాప్తంగా నీటి బిందువు - జలసింధువు ముమ్మరం
- 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు
- ఇప్పటికే 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి

**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

సింగరేణి ఆధ్వర్యంలో జల వనరుల సంరక్షణ ఉద్యమంపెద్ద ఎత్తున చేపడుతున్నట్లు ఆ సంస్థ సీఎండీ బలరామ్ ప్రకటించారు. భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సింగరేణి పరిధిలో నీటి బిందువు జల సింధువు.. పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్ని ఏరియాల జనరల్ మెనేజర్లను ఆదేశించారు. ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతుండడంపై సంతృప్తి వ్యక్తం చేవారు. వచ్చే నెల 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం. 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని చెప్పారు. పనులను మరింత వేగిర పరుస్తూ వచ్చే నెల 15 నాటికి మొత్తం చెరువులనిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాల్లో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు.

తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచామన్నారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయన్నారు. కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదని చెప్పారు. ఈ చెరువుల నిర్మాణంసింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉందన్నారు.

### 62 మినీ చెరువుల వివరాలు

మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం1లో, రామగుండం2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది. ఈ సమీక్షలో కొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**సారంగాపూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన తొండకూరి సాయన్న (45) ఆటోడ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో నిర్మల్ నుంచి స్వర్ణ గ్రామానికి వెళ్తున్నాడు. ఆటోను అతివేగం, అజాగ్రత్తగా నడపడం వల్ల కౌట్ల(బి) శాంతినగర్ మూలమలుపు వద్దకు చేరుకోగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్రగాయం కాగా 108లో నిర్మల్ ప్రభుత్వ ఏరియాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి

**నెన్నెల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**



ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మండలంలోని కొత్తగూడం గ్రామానికి చెందిన యువకుడు దుర్గం బాలస్వామి (26) వ్యవసాయ పని కోసం తన సొంత ట్రాక్టర్తో సోమవారం నెన్నెలకు వస్తున్నాడు. ప్రమాదవశాత్తు ఒక్కసారిగా స్టీరింగ్ అదుపు తప్పి బోల్తాపడింది. ట్రాక్టర్ కింద బాలస్వామి శరీరం మొత్తం ఇరుక్కు పోయింది. గ్రామస్తులు వచ్చి అతడిని బయటకు తీసి 108లో బెల్లంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి తమ్ముడు జీవన్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతుడికి భార్య ప్రసన్న, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

## అడవి పందుల దాడిలో ముగ్గురికి గాయాలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలో కౌటగూడలో సోమవారం అడవి పందుల దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. కుమురం రవి, ప్రేమలత, రాజుబాయిలు ఉదయం 10 గంటల ఇంటి ముందు కూర్చొన్నారు. వీరిపై ఒక్కసారిగా అడవిపందులు వచ్చి దాడి చేయగా గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం ప్రేమలత, రాజుబాయిను మంచిర్యాలకు రెఫర్ చేశారు.



## తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

**ఉట్నూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

తండ్రి మందలించాడని కొడుకు షుగర్ మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలో ఈఘటన చోటు చేసుకుంది. ఎస్సై మనోహర్ కథనం ప్రకారం.. ఉట్నూర్లోని శాంతినగర్ కాలనీకి చెందిన చౌహాన్ రాంకుమార్ కుమారుడు చౌహాన్ సాయి (20) ఇంటర్ పూర్తి చేశాడు. అప్పటి నుంచి ఖాళీగా ఉంటున్నాడు. ఏదైనా పని చేసుకోవాలని తండ్రి మందలించాడు. క్షణికావేశంలో ఈనెల 26న రాత్రి ఇంట్లో అధిక మోతాదులో షుగర్ మాత్రలు మింగాడు. ఆపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు గమనించి ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదిలాబాద్ రిమ్స్కు పంపించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. తండ్రి రాంకుమార్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పాన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

**నిర్మల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని విశ్వనాథ్పేట్, శాంతి నగర్, చైన్గేట్ సమీపంలోని పలు పాన్షాపుల్లో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వ ర్యంలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఓసీబీ పేపర్స్ లభ్యం కాగా, సాధారణంగా వీటిలో గంజాయితో చుట్టి కాల్చడానికి ఈ పేపర్లు వాడతారని ఏఎస్పీ తెలిపారు. దీనిపై విచారణ చేయిస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ సేవించిన, రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్సై రవి, ప్రొబేషనరీ ఎస్సై జుబీర్, సుప్రియ ఉన్నారు.




## అనారోగ్యంతో బాలింత మృతి

**కాసిపేట, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**



అనారోగ్యంతో బాలింత మృతిచెందింది. మండలంలోని మల్కేపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు.. మల్కేపల్లికి చెందిన పెరుగు రజిత(28), వెంకటేశ్ భార్యభర్తలు. పెళ్లయినప్పటి నుంచి రజిత సికిల్సెల్ వ్యాధితో బాధపడుతోంది. ఈనెల 8న కరీంనగర్లోని ప్రతిమ ఆస్పత్రిలో రెండో కాన్పులో ఆమె బిడ్డకు జన్మనిచ్చింది. వారం రోజులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చింది. మూడు రోజుల క్రితం అనారోగ్యానికి గురైంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. సోమవారం చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆస్పత్రిలో ఉండగానే మూడుసార్లు గుండెపోటు వచ్చినట్లు కుటుంబ సభ్యులు వైద్యులతో వాదనకు దిగినట్లు సమాచారం.

# భూభారతితో భూ సమస్యల పరిష్కారం

## యాపల్‌గూడలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం రైతులకు చట్టం రైతుల సమస్యల పరిష్కారానికి రూపొందించిన భూ భారతి చట్టం పై సదస్సులో రైతులు అవగాహన చేసుకొని గ్రామాల్లోని ప్రజలకు క్లుప్తంగా అర్థమయ్యేలా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టం-2025లో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని సోమవారం జిల్లాలోని రూరల్ యాపల్ గూడలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి జయ జయ హే గీతంతో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు అరిగేల కిష్టయ్య, మామిడ్ల భూమయ్య, అనుముల సాగర్, బండి దత్తాత్రేయ, తదితరులు యాపల్‌గూడలో ఉన్న సమస్యలు పార్డిబి, సాదా బైనామా తదితర సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారి సమస్యలకు భూ భారతి చట్టంలో పరిష్కారించుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టంను అమలు చేయడం జరిగిందన్నారు. రైతులకు భూమి ఎంతో ముఖ్యమని, రైతు కుటుంబం భూమిపై ఆధారపడి జీవిస్తుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలను జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని, రికార్డులను తప్పులు ఉంటే సరి చేయడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే సంభందిత అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూమి మార్పిడిలోవారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారులు వస్తారని, ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు ద్వారా గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ చట్టం రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను అధ్యయనం చేసి, ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని తెలిపారు. పార్ట్ బి లో పెండింగ్‌లోని భూమికి పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏదో వినోద్ కుమార్, తహసీల్దార్, ఎంపిడిఓ, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలని ధర్నా

**దస్తూరాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

దస్తురాబాద్ మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం సంఘం నాయకులు మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. రైస్ మిల్లు యజమానులు ఒక్కో సంచికి మూడు కిలోలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రైస్ మిల్లర్స్ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులందరికీ రసీదులు ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టే విధంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు నష్టపోకుండా చూడాలని, రైతులను దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్స్ పై కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జాజి మొగ్గ లింబాద్రి, బరిగెల గంగాధర్ , చించోలి రాములు, నన్నకుమార్ , జాజిమొగ్గ ఆశన్న తదితర రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం శుభ్రత యంత్రంపై రైతులకు అవగాహన

**మంచిర్యాల, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రైతులకు ఆటోమాటిక్ వరి శుభ్రత యంత్రం వాడే విధానం తద్వార కలిగే ప్రయోజనాలపై రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడారు. ఆటొమాటిక్ వరి క్లీనర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, లక్షెట్టిపెట్ ద్వారా మండలానికి మంజూరు అయిందని ఈ యంత్రంనుపయోగించి ఒక గంట వ్యవధిలో ఒక ఎకరా పొలంలో పండిన ధాన్యాన్ని శుభ్రపరచుకోవచ్చని, యంత్రానికి అమర్చబడిన పొడవాటి పైప్ ను ధాన్యం కుప్ప వద్ద ఉంచినప్పుడు విద్యుత్ మోటార్ ద్వారా యంత్రం పని చేసి ఫ్యాన్ ద్వారా జాలీల నుండి నాణ్యమైన ధాన్యం ప్రత్యేకంగా వేరు చేయబడి అందులో నుండి తాలు, తప్ప,



రాళ్లు, రప్పలు, మట్టి పెల్లలు, వరి గడ్డి వంటివి ప్రత్యేక మార్గం ద్వారా బయటికి వస్తాయన్నారు. రైతులు ఈ యంత్రాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కనకరాజు, వరి కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ రాయమల్లు, రైతులు ఫిరోజ్ పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలని పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌వు కాంట్రాక్టర్లను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మా ణం పనులను, ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు విధ్య వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందు కు సాగుతోందన్నారు. త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షుడు ఎండీ,ఆరీఫ్, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, యూత్ అధ్యక్షు డు రాందేని చిన్న వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు సురేష్‌నాయక్, వెంకటేష్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, పాల్గొన్నారు.

**అంబలి కేంద్రం ఏర్పాటు..**

పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తాలో కొక్కిరాల రఘుపతిరావు చారిటేబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, మండల అధ్యక్షుడు రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్, యూత్ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.



### పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు

## ఉచిత సమ్మర్ క్యాంప్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

పాఠశాలలో చదువుతున్న రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు మీ కోసంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నార్నూర్, గాదిగూడ ప్రాంతాలలోని ఆదివాసి విద్యార్థిని విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొని వివిధ అంశాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల వరకు పోలీసు హెడ్ క్వార్టర్స్ అదిలాబాద్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, నార్నూర్, పోలీస్ స్టేషన్‌లలో ఏక కాలంగా మే 1 నుండి 31 వరకు సమ్మర్ క్యాంప్ ఉచితంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కనీసంగా రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు వరకు చదువుతున్న విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనేందుకు అర్హులన్నారు. విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లో ఈనెల 30వ తేదీ లోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో పోలీసులు విద్యార్థినీ విద్యార్థులకు కరాటే, యోగ, పిఈటి, వాలీబాల్, కబడ్డీ, క్రీడాంశాలలో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఉత్సాహం ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనలన్నారు.

### అప్పుల బాధతో

## యువకుడి బలవన్మరణం

**ముథోల్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జౌలా(కే) గ్రామానికి చెందిన యువకుడు పిల్లెవాడ్ లక్ష్మణ్ (25) అప్పులు తీర్చేమార్గం లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ట్రెయినీ ఎస్సై నవనీత్ రెడ్డి కథనం ప్రకారం.. లక్ష్మణ్ గత రెండేళ్ల క్రితం రూ.2 లక్షల అప్పు తీసుకుని ఫైనాన్స్‌పై ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. కిరాయికి ట్రాక్టర్ నడవకపోవడంతో ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదు. దీంతో ట్రాక్టర్ను అమ్మి కిస్తీలు కట్టాడు. గతంలో తీసుకున్న రూ.2 లక్షల అప్పు ఎలా తీర్చాలనే బెంగతో మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం అర్ధరాత్రి అందరు నిద్రపోయాక ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న ట్రెయినీ ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తల్లి లక్ష్మిబాయి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేష్

**మందమర్రి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ నియమించారు. శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ స్థాయిలో పని చేస్తున్న ఏకైక సంఘమని 16 రాష్ట్రాల్లో విస్తరించి అణగారిన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. దీనిలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీని నిర్మాణం చేసేందుకు కమిటీలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఐడియాలజీ గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్ ను నియమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన ఉప్పులేటి నరేష్ మాట్లాడు తూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్. వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కాదారం అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ను జిల్లాలో పటిష్టం చేసి భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ బి. ఆర్



అంబేద్కర్ ఆశయ సాధనకు ఎస్సి, ఎస్టి, బిసీ, మైనారిటీల ఐఖ్యతకు కృషీ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరు మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపెల్లి సతీష్, సీనియర్ నాయలు రాజన్న మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# పార్టీ విధేయులకు త్వరలో పదవులు

- పార్టీ కోసం కష్టపడినవారికి సముచిత స్థానం కల్పిస్తాం
- ప్రతి పదవికి మూడు పేర్లు పరిశీలన..
- కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోంది
- రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్





**ఆదిలాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

త్వరలో పార్టీకి సంబంధించి అన్ని పదవులు నియామక ప్రక్రియ మొదలవుతుం దని, జెండా మోసిన ప్రతి కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ తాహెర్ బిన్ హంద న్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం తాహెర్ బిన్ హందన్ మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి బలమని, కాంగ్రెస్ పార్టీ ఎంతో చరిత్ర కలిగిన పార్టీ అని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టాల ఫలితమే నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉందని 1925లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహాత్మా గాంధీ అధ్యక్ష పదవి చేపట్టి వంద సంవత్సరాల ఉత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అందుకే జై బాపు జై భీం జైసంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**మండలాల అధ్యక్షులు ఎంపిక..**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి ప్రక్షాళన చేసేందుకే జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు అందులో భాగంగానే తమను ఇన్చార్జిలుగా ఇక్కడికి పంపించినట్టు స్పష్టం చేశారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి 10వ తేదీ వరకు మండలాల అధ్యక్షులు ఎంపిక పూర్తి జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పదవికి మూడు పేర్లు పరిశీలనలోకి తీసుకొని నాయకులు, కార్యకర్తల సూచనల ప్రకారం ఎంపిక ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పరిశీలకులు చిట్ల సత్యనారాయణ, అసెంబ్లీ ఇంచార్జి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, బోథ్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జిలు ఆడె గజేందర్, శ్యాం నాయక్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాంగో మార్కెట్‌లో విక్రయాలు ప్రారంభం



## మామిడి మద్దతు ధరకు కృషి చేస్తా - బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మ్యాంగో మార్కెట్‌కల ఎట్టకేలకు నెరవేరింది. దశాబ్దాలుగా మామిడి రైతులు, ప్రజలు మ్యాంగో మార్కెట్ కోసం ఎదురుచూస్తున్నారు. మ్యాంగో మార్కెట్ నిర్మాణం జరిగి ఎంతో కాలమైన మామిడికాయల కొనుగోలు సౌలభ్యం కానరాలేదు. బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ పక్కన రూ. కోటి 70 లక్షలతో నిర్మించిన మ్యాంగో మార్కెట్ ను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడారు. ఇంతకాలం రైతులు కొనుగోలు కేంద్రం సౌలభ్యం లేక దూర ప్రాంతాలకు వెళ్లి తీవ్రంగా నష్టపోపోయారని వాపోయారు. మామిడి రైతుల సౌలభ్యం కోసం మ్యాంగో మార్కెట్ కొనుగోళ్ళు ఇకనుంచి బెల్లంపల్లి నుంచే సాగుతాయన్నారు. రైతు ఆర్థిక అభివృద్ధికి సాయ శక్తుల కృషి చేస్తానన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో మామిడి రైతులకు మామిడి మార్కెట్ లేక మహారాష్ట్ర, నాగపూర్ రాష్ట్రాలకు వెళ్లి అమ్ముకునే అఘాత్యం ఇకనుంచి రైతులకు లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంతో ఎన్నో ఏళ్ళుగా మామిడి రైతుల బాధలు ఇక నుంచి దూరం కానున్నాయన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలోనే మామిడి కాయల విక్రయాలకు మార్కెట్ ను రూ. కోటి 70 లక్షల వ్యయంతో నిర్మించినప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిందన్నారు. మామిడికాయల మార్కెట్ ప్రారంభంతో రైతుల కళ్ళలో ఆనందం చూడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి మామిడి సీజన్ లో మామిడి కాయలు అమ్ముకోవడానికీ దూర ప్రాంతాలకు వెళ్లి గిట్టుబాటు ధర రాక రైతులు పడే కష్టాలు తెలుసునన్నారు. అందుకే ఇదే సీజన్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతుల కష్టాలు తీర్చడానికి ఫ్రూట్ ఎక్స్ కంపెనీ సహకారంతో రైతులకు గిట్టుబాటు ధరతో మార్కెట్ ను ఏర్పాటు చేశామన్నారు. మామిడి మార్కెట్ ఏర్పాటుతో నెన్నెల, కన్నెపల్లి, భీమిని, తాండూరు, పాత బెల్లంపల్లిలోని రైతులకు మార్కెట్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ సౌకర్యంతో పండ్ల తోటల రైతుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. మామిడి తోటలకు నియోజకవర్గంలోని సారవంతమైన భూములు ఉన్నాయన్నారు. రైతులు వివిధ పండ్ల తోటలు వేసి ఇదే మార్కెట్ లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చన్నారు. కోల్డ్ స్టోరేజీ కూడా ఏర్పాటు చేసి రైతులకు మరింత లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటుకి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కారుకూరి రామచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY




# ఎస్టీపీపీకి పలు విభాగాల్లో బహుమతులు

**జైనూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని డిపార్టుమెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ని ర్వహించిన వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎట్ వర్క్ అనే కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టీపీపీ సేఫ్టీ బృందం రెండు బహుమతులు గెలుపొందింది. సేఫ్టీ పోస్టర్ డ్రాయింగ్ కాంపిటీషన్లో శ్రీ నాథ్ బహుమతి గెలుపొందగా, ఎస్టీపీపీ నాటిక బృందం రక్షణపై అవగాహన కల్పిస్తూ నాటికను ప్రదర్శించగా మరో బహుమతి గెలుపొందింది. డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాల్రావు, డాక్టర్ సంజయ్ చతుర్వేది, హేమచంద్ర చే తులమీదుగా బహుమతులు అందుకున్నారు. డీజీఎం పంతులా, ఎస్ఈ సేఫ్టీ సురేశ్, డివైఎస్సీ శ్రీనాథ్, పవర్మేక్ సేఫ్టీ అధికారి శ్రావణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వృద్ధ క్రీడాకారులకు అభినందన

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం)**

నేషనల్ మాస్టర్స్ గేమ్స్ - 2025లో పరుగు పందెంలో పతకాలు సాధించిన ఆసిఫాబాద్ మండలం బూర్గుడ గ్రామానికి చెందిన వైరాగడె శకుంతల, ఆనంద్రావ్ దంపతులను జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం అదనపు ఎస్పీ ప్రభాకర్రావు అభినందించారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో ఈ నెల 20 నుంచి 26 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీల్లో శకుంతల 50ప్లస్ ఏజ్ గ్రూపు మహిళా విభాగంలో 10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లో మొదటిస్థానం, ఆనంద్ రావ్ 55 ప్లస్ ఏజ్ గ్రూపు పురుషుల విభాగం రేస్ వాక్‌లో రెండో స్థానంలో నిలిచారు. ఏఎస్పీ మాట్లాడుతూ గెలవాలనే కోరికకు వయస్సు అడ్డురాదనే నిజాన్ని ఆనంద్రవ్ దంపతులు రుజువు చేశారన్నారు.

